క్లుప్తంగా

రైతులకు యూరియా పంపిణీ

పాలకుర్తి: పుట్నూర్ డీసీఎంఎస్ ద్వారా సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. కేంద్రానికి యూరియా రానుందనే ముందస్తు సమాచారం మేరకు రైతులు ఉదయం నుంచే పుట్నూర్ డీసీఎంఎస్ గోదాం వద్ద వేచి ఉన్నారు. మండలానికి 15 మెట్రిక్ టన్నుల యూరియా రాగా.. కుక్కలగూడుర్, గుడిపల్లి, జయ్యారం గ్రామాల పరిధిలోని 191 మంది రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయాధికారి బండి ప్రమోద్‌కుమార్ తెలిపారు.

అక్షరాస్యత దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈవో మహేశ్‌కుమార్

కాల్వశ్రీరాంపూర్: అక్షరాస్యత అభివృద్ధికి విద్యావంతులు తమవంతు కృషి చేయాలని ఎంఈవో సిరిమల్ల మహేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత, ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులను సన్మానించారు. హెచ్‌ఎం అత్తె రాజారాం, సీహెచ్ విజయకుమార్, ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



కమాన్‌పూర్: జూలపల్లి గ్రామంలో ప్రధాన రహదారిపై ప్రమాదకరంగా ఉన్న గుంతలను కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు రెబల్ రాజ్‌కుమార్ సోమవారం కంకరతో పూడ్చివేయించారు. మాజీ ఎంపీటీసీ శేవ్వ శంకరయ్య, బీమరాజు, అల్లి సురేశ్, బండ కొమురయ్య, మిడిదొడ్డి సుధాకర్ ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలలో రక్త పరీక్షలు



రక్త పరీక్షలు చేస్తున్న ఎల్‌టీలు

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ పోరం అయిన ఎస్ఎఫ్ఎస్ ఆధ్వర్యంలో రాణి అబ్బాక జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ల్యాబ్ టెక్నీషియన్లు రక్త పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, అధ్యాపకులు శ్రీనివాస్, కీర్తన, సౌమ్య, సంజయ్, ఏబీవీపీ నాయకులు, కన్వీనర్ సందనవేణి ఓమేశ్ తదితరులున్నారు.

ఆలయంలో పూజలు



భక్తులకు అన్న ప్రసాద వితరణ

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రుద్రాభిషేక పూజలు అర్చకుడు ఉద్దండ నవీన్ నిర్వహించారు. ప్రశాంత్‌నగర్ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేశారు. ధర్మకర్తలు పాల్గొన్నారు.

ప్రాదేశిక ఎన్నికలపై సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో పూర్ణచందర్‌రావు

కాల్వశ్రీరాంపూర్: ప్రాదేశిక ఎన్నికల సందర్భంగా జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన డ్రాఫ్ పోలింగ్ స్టేషన్స్, డ్రాఫ్ ఎలక్ట్రోరల్ రోల్స్ జాబితా ప్రదర్శించారు. జాబితాపై ఏమైనా అభ్యంతరాలుంటే తెలపాలని ఎంపీడీవో పూర్ణచందర్‌రావు నాయకులను కోరారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు గాజనవేన సదయ్యయాదవ్, చిలువేరు సంపత్, సంతోష్, సతీశ్, సూపరింటెండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ రంగు రవి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

పాలకుర్తి: బామ్లానాయక్‌తండా గ్రామానికి చెందిన పద్మకు సోమవారం మాజీ సర్పంచ్ బదావత్ రాజునాయక్ ఆర్థిక సాయం చేశారు. పద్మ కిడ్నీలు చెడిపోయి ప్రస్తుతం కరీంనగర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బాధితురాలిని పరామర్శించిన రాజునాయక్ దంపతులు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల నగదు అందజేశారు. రమేశ్, భూక్యా రాజేశ్, సన్నీ తదితరులున్నారు.

నకిలీ విత్తనాలతో రైతుల పరేషాన్



మల్యాలలో పత్తి పంట పరిశీలిస్తున్న వంగళ తిరుపతిరెడ్డి

కాల్వశ్రీరాంపూర్: నకిలీ పత్తి విత్తనాలతో రైతులు మోసపోయిన సంఘటన మల్యాల గ్రామంలో వెలుగులోకి వచ్చింది. స్థానిక మాధవి ఎరువులు విత్తనాల డీలర్ సబ్బని శంకర్ దుకాణంలో కబడ్డీ పత్తి విత్తనాలు కొనుగోలు చేశామని, పూత, కాత, ఎదుగుదల లేక ఆకులు ముడుచుకుపోయి ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాలు ఇచ్చిన డీలర్‌ను ప్రశ్నిస్తే.. తాము ప్యాకెట్‌కు రూ.20 లాభం తీసుకొని ఇచ్చామని, మాకేమీ సంబంధం లేదని దురుసుగా చెప్పాడని వాపోయారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామని, పత్తి చెట్లు పట్టుకుపోయారని, ఇప్పటివరకు ఎలాంటి సమాచారమివ్వలేదన్నారు. కౌలు పైకం, ఎరువులు, విత్తనాలు, దున్నుడు కూళ్లు, కలుపు కూళ్లు అన్నీ కలిపి ఇప్పటివరకు ఎకరానికి రూ.60వేలు పెట్టుబడి పెట్టామని, ఇలా మోసపోతామని తాము అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన ఉల్లి సదయ్యతోపాటు మరికొందరు రైతులు ఇదేవిధంగా నష్టపోయారు.

పరిహారం చెల్లించాలి

నకిలీ పత్తి విత్తనాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.లక్ష పరిహారమందించాలని మాజీ జెడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి డిమాండ్ చేశాడు. సంబంధిత అధికారులు వెంటనే పత్తి పంటను పరిశీలించి బాధిత రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు పట్టించుకోకుంటే రైతుల పక్షాన ఆందోళన చేయడంతోపాటు ఫోరంలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

ఎన్నికల ప్రక్రియ ప్రారంభం



జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం-తెలంగాణ ప్రాజెక్టు ఉద్యోగ గుర్తింపు సంఘం ఎన్నికల తొలి ఘట్టం సోమవారం ప్రారంభమైంది. ఈసందర్భంగా పరిపాలనా భవనంలోని హెచ్‌ఆర్ అధికారి బిజయ్‌కుమార్ సిగ్దర్‌కు ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్, సీఐటీయూ నాయకులు నామినేషన్ పత్రాలను అందించారు. ఎన్టీపీసీలో మొత్తం ఓటర్లు 213 మంది ఉన్నారు. ఈనెల 11న ఉపసంహరణ, 12న పరిశీలన, 13న పోటీలో ఉండే యూనియన్ల జాబితా విడుదల, 25న రహస్య పద్ధతిన ఓటింగ్ ఉంటుంది. ఉదయం 6 గంటలకు పోలింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 3.30గంటలకు ముగుస్తుంది. సాయంత్రం 4 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఆ తర్వాత ఫలితాల వెల్లడిస్తారు. ఐఎన్‌టీయూసీ అనుబంధ ఎన్టీపీసీ మజ్దూర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య, జనరల్ సెక్రటరీ ఆరెపల్లి రాజేశ్వర్, బీఎంఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘ ప్రెసిడెంట్ కేతిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ ఎన్.సాగర్‌రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ గొల్ల, సీఐటీయూ అనుబంధ ఎన్టీపీసీ యునైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ఎన్.బిక్షపతి, కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈదునూరి భూమయ్య, ప్రధాన కార్యదర్శి ఇ.రాజేశ్వర్, కోశాధికారి జి.భిక్షపతి, కార్యదర్శి రాసపల్లి కుమార్‌తో కలిసి తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు.

కరాటే పోటీల్లో ప్రతిభ



పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలోని ట్రినిటి ప్రైమరీ స్కూల్ విద్యార్థి సహస్రన్ కుంగ్‌ఫూ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ చూపి బంగారు పతకం సాధించాడు. సోమవారం మాజీ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి విద్యార్థిని అభినందించారు. గ్రాండ్ మాస్టర్ యాదగిరి తదితరులున్నారు.

రామగుండం: కరీంనగర్ రెవెన్యూ గార్డెన్‌లో సోమవారం మూడో రాష్ట్రస్థాయి ఓపెన్ టూ ఆల్ స్టయిల్స్ కుంగ్‌ఫూ కరాటే చాపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. రామగుండం హైస్కూల్ విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచినట్లు హెచ్‌ఎం అజ్మీరా శారద తెలిపారు. ఆరోతరగతి విద్యార్థులు స్పారింగ్ విభాగంలో తొలి 3 స్థానాలు సాధించారన్నారు. ప్రసన్న బంగారు, యశ్వంత్ వెండి, మనాస్ కాంస్య పతకాలు సాధించారని చెప్పారు. కాటా విభాగంలో ఏడోతరగతి విద్యార్థిని రీతిక కాంస్య పతకం సాధించిందన్నారు. కరాటే మాస్టర్ శానగొండ శ్రీనివాస్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

ధర్మారం: బొట్లవనపర్తి గ్రామానికి చెందిన డ్రాగన్ స్వార్డ్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు పలు విభాగాల్లో రాష్ట్రస్థాయి కుంగ్‌ఫూ పోటీల్లో పాల్గొని పతకాలు సాధించినట్లు మాస్టర్ లింగంపెల్లి రమేశ్ తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారని, పసుపునూటి జయ, పసుపునూటి అద్విక్, జల్ల అర్పిత పతకాలు సాధించారన్నారు.

ఉద్యోగావకాశాలు కల్పించాలి



మాట్లాడుతున్న భూనిర్వాసితులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం సంస్థ నిర్మాణంలో తమ విలువైన భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు షరతులు లేకుండా ఉద్యోగావకాశాలు కల్పించాలని రామగుండం ఎన్టీపీసీ భూనిర్వాసితుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బయ్యపు ప్రభంజన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఖాజా అజీమొద్దీన్, పలువురు సోమవారం కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. ప్రాజెక్టు నిర్మాణంలో 17 రెవెన్యూ గ్రామాలకు చెందిన రైతులు భూములిచ్చారన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన ఎన్టీపీసీ సంస్థ భూనిర్వాసితులకు ఉద్యోగాలివ్వకుండా కాలయాపన చేస్తోందని ఆరోపించారు. 10,300 ఎకరాల భూములను తీసుకొని భూనిర్వాసితులకు హామీ పత్రాలను రాసిచ్చారన్నారు. కరీంనగర్ ఎంప్లాయిమెంట్ జాబితా ప్రకారం 463 మంది, పెద్దపల్లి ఎంప్లాయిమెంట్ జాబితా ప్రకారం 216 మంది అర్హులున్నారని అన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి



అవగాహన కల్పిస్తున్న అరుణ

సుల్తానాబాద్‌రూరల్: మహిళా చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మహిళా సాధికారత కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు. తొగర్రాయిలోని గ్రామ మహిళా సమైక్య సంఘం సభ్యులకు సోమవారం మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. చైల్డ్ కౌన్సిలర్ వెంకటస్వామి, చైల్డ్‌లైన్ సూపర్‌వైజర్ రమాదేవి, వీవోఏ మమత, సంఘ సభ్యులున్నారు.

మంథని: మహిళలు లింగ వివక్ష లేకుండా సాధికారత దిశగా ముందుకు సాగాలని సీడీపీవో పుష్పలత, నశాముక్త్ భారత్ జిల్లా కమ్యూనిటీ ఎడ్యూకేటర్ శ్యామల సూచించారు. సోమవారం సీడీపీవో కార్యాలయంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు.

పాలకుర్తి: బసంత్‌నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, కొత్తపల్లి గ్రామంలో స్థానిక మహిళలకు జిల్లా మహిళా సాధికారత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్టు సుచరిత పాల్గొని పలు విషయాలపై అవగాహన కల్పించారు. బసంత్‌నగర్ హైస్కూల్ హెచ్‌ఎం గాయత్రీదేవి, రాజేందర్, కొత్తపల్లి గ్రామ సీసీ రాజ్యలక్ష్మి, వీవో ప్రెసిడెంట్ లలిత, శృతి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించాలి

సుల్తానాబాద్: విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో రాణించినపుడే భవిష్యత్తు బాగుంటుందని డీవైఎస్‌వో సురేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎస్‌జీఎఫ్ జోనల్ పలు రకాల క్రీడలను ప్రారంభించారు. సుల్తానాబాద్, ఓదెల, ఎలిగేడు, జూలపల్లి మండలాల విద్యార్థులు 250 మంది పాల్గొన్నారు. ఎంపీడీవో దివ్యదర్శన్‌రావు, మున్సిపల్ కమిషనర్ రమేశ్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ లక్ష్మణ్, ఎంఈవో ఆరపల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మంథని: క్రీడలతో మానసికోల్లాసం చేకూరుతుందని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో మంథని, రామగిరి, ముత్తారం, కమాన్‌పూర్, మండలాల ప్రైవేటు పాఠశాలల 69వ జోనల్ పోటీలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్నతో కలిసి ప్రారంభించారు. సింగిల్‌విండో డైరెక్టర్ రావికంటి సతీశ్‌కుమార్, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, జోనల్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ తదితరులున్నారు.

ఘనంగా ఫిజియోథెరపీ డే

పెద్దపల్లిరూరల్: జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో సోమవారం ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం నిర్వహించారు. ఫిజియోథెరపిస్టులు శ్రావణి, మౌనిక, అయేషా సిద్ధిఖిని జిల్లా వైద్యాధికారి వాణిశ్రీ, సూపరింటెండెంట్ శ్రీధర్ సత్కరించారు. అంతకు ముందు కేక్‌కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

ముదిరాజ్‌లకు ప్రాధాన్యమివ్వాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నర్సయ్య, నాయకులు

పెద్దపల్లిరూరల్: బీసీల్లో అత్యధిక జనాభా గల ముదిరాజ్‌లకు రాజకీయ రంగంలో ప్రాధాన్యమివ్వాలని ముదిరాజ్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ అన్నారు. పెద్దపల్లిలో జిల్లా మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, నాయకుడు కొలిపాక శ్రీనివాస్ తదితరులతో కలిసి ఈనెల 10న కరీంనగర్‌లో తలపెట్టిన బహిరంగ సభ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. నాయకులు కాశబోయిన శేఖర్, రవి, సంపత్, గంగుల సతీశ్, సంతోష్, కృష్ణ తదితరులున్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాల ఫిర్యాదు

ధర్మారం: మండలంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. నందిమేడారం గ్రామానికి చెందిన హరీశ్ ఇంటిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన సోగాల తిరుపతి దాడి చేసేందుకు యత్నించాడని బీఆర్ఎస్‌కు చెందిన నాయకులు ఫిర్యాదు చేశారు. సోగాల తిరుపతి హరీశ్‌పై ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఫ్లెక్సీ చించివేతపై ఫిర్యాదు



ఓదెల: రూపునారాయణపేట గ్రామంలో బీఆర్ఎస్ ఫ్లెక్సీని గుర్తుతెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి చించివేశారు. గ్రామస్తులకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు, ఎన్నిక పేరిట ఏర్పాటు చేసిన నాయకుల ఫొటోలతో కూడిన ఫ్లెక్సీని ధ్వంసం చేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు కలవరం చెందారు. గ్రామ అధ్యక్షుడు బిసగోని ప్రభాకర్ పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సన్మానం



ఓదెల: కొలనూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ప్రవీణ్‌రెడ్డి వావిలాలకు, అకౌంటెంట్ రంజిత్ ఇల్లంతకుంటకు, క్యాషియర్ స్వప్న హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. బీజేపీ నాయకుడు కర్రె ప్రభాకర్‌రెడ్డి, డీలర్ల సంఘం జిల్లా నాయకుడు మద్దెల నర్సయ్య, బ్యాంకు సిబ్బంది బొజ్జ దివ్య, డ్వాక్రా గ్రూపు మహిళలు సన్మానించారు.

సహజ కవయిత్రికి సత్కారం



రాజేశ్వరిని సత్కరిస్తున్న కొలకలూరి ఇనాక్, కోలేటి దామోదర్ తదితరులు

పెద్దపల్లిరూరల్: పట్టణానికి చెందిన సహజ కవయిత్రి బొమ్మిదేని రాజేశ్వరిని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సోమవారం సత్కరించింది. హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభ(చిక్కడపల్లి)లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఆచార్య దేవోభవ అనే అంశంపై నిర్వహించిన కవి సమ్మేళనంలో పాల్గొని కవిత ఆలపించారు. పద్మశ్రీ కళాప్రపూర్ణ ఆచార్య కొలకలూరి ఇనాక్, రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ తదితరుల చేతుల మీదుగా సత్కారం పొందారు.

రోస్టర్ విధానం రద్దు చేయాలి

పెద్దపల్లిరూరల్: మాల సామాజికవర్గానికి జరిగిన రోస్టర్ విధానాన్ని రద్దు చేయాలని జైభీం సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మధు డిమాండ్ చేశారు. పెద్దపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిరసన వ్యక్తం చేసి వినతిపత్రం అందించారు. నాయకులు చందు, సాంబశివరావు, రాజయ్య, రాజు, రమేశ్, శ్రీనివాస్, కుమార్ ఉన్నారు.

నిరుపయోగంగా మరుగుదొడ్లు



సుల్తానాబాద్‌రూరల్: గత ప్రభుత్వం ప్రతీ గ్రామంలో ఆర్భాటంగా నిర్మించిన సామూహిక మరుగుదొడ్లు నేటికీ నిరుపయోగంగా ఉన్నాయి. ప్రభుత్వం మారినా వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో.. వాటిని గ్రామస్తులు వినియోగించుకోలేకపోతున్నారు. వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.



కమాన్‌పూర్: కిష్టంపల్లెలో రహదారి పక్కన మురుగు నీటి గుంతలో తాగునీటి పైపులైన్ ఉంది. తాగునీరు కలుషితమై ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదముంది. మురుగు నీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

కార్మికులను మోసం చేస్తున్న సీఐటీయూ



మాట్లాడుతున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-2 ఏరియా సింగరేణి గనుల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సొంతిల్లు కావాలా.. కొత్త క్వార్టర్ కావాలా అంటూ బ్యాలెట్ ఓటింగ్‌తో కార్మికుల అభిప్రాయ సేకరణ పేరుతో కార్మికులను అయోమయంలో పడేస్తూ మోసం చేస్తోందని హెచ్‌ఎంఎస్ యూనియన్ ఆర్జీ-2 వైస్ ప్రెసిడెంట్ దావు రమేశ్ అన్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ ప్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతీ కార్మికుడికి అన్ని సౌకర్యాలతో క్వార్టర్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రతీ కార్మికుడికి సింగరేణి యజమాన్యం 200 గజాల స్థలంతోపాటు రూ.20లక్షల వడ్డీ లేని రుణమివ్వాలన్నారు. జితేందర్‌రెడ్డి, ఎండీ ఆయాజుద్దీన్, నవీన్, పాషా, నర్సయ్య, రాజు, రాంప్రసాద్, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

లాభాల వాటా పంపిణీలో విఫలం



అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రామగిరి: సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులకు లాభాల వాటాను పంపిణీ చేయడంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు పూర్తిగా విఫలమయ్యాయని హెచ్‌ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ గోశిక అశోక్ అన్నారు. సోమవారం ఏపీఏ గని ఆవరణలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి హెచ్‌ఎంఎస్ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. సెక్రటరీ మడ్డి బీరయ్య, బ్రాంచ్ సెక్రటరీ దస్తగిరి, కోట మహేశ్, పిట్ సెక్రటరీ రేవెల్లి రాజశేఖర్, నాయకులు ఉప్పు రమేశ్, రానా చరణ్, గోశిక శ్రీకాంత్, రవికుమార్, తాళ్లపల్లి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ స్థల పరిశీలన



స్థలం పరిశీలిస్తున్న అధికారులు

గోదావరిఖని: సింగరేణి మినీ కమ్యూనిటీ హాల్ ప్రతిపాదిత స్థలాన్ని ఆర్జీవన్ అధికారులు సోమవారం పరిశీలించారు. స్థానిక జీఎంకాలనీ కంపెనీ క్వార్టర్లలో నివాసముంటున్న కార్మిక కుటుంబాల విజ్ఞప్తి మేరకు పాత సూపర్‌బజార్ ప్రాంతంలో మినీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం, అంచనా వ్యయం గురించి సందర్శించారు. అధికారులు రవీందర్‌రెడ్డి, వసంతకుమార్, యూనియన్ నాయకులు మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోశం, వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

12న ఫ్యామిలీ డే వేడుకలు

గోదావరిఖని: సింగరేణి ఫ్యామిలీ డే వేడుకలు ఈనెల 12న స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు ఆర్జీవన్ అధికార ప్రతినిధి రవీందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 10న ఉదయం 10 గంటలకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సీఈఆర్ క్లబ్‌లో సభ్యత్వం ఉన్న ఉద్యోగుల కుటుంబాలు పాల్గొనాలని కోరారు.

ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ అమలు చేయాలి



ఫిర్యాదు చేస్తున్న నాయకులు

రామగిరి: సింగరేణిలో పని చేస్తున్న సులభ్ కార్మికులకు ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్ అమలు చేయాలని సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఇన్‌చార్జి కమిషనర్ నేనావత్ రాంబాబుకు ఫిర్యాదు చేసినట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న తెలిపారు. సింగరేణిలో విధులు నిర్వహిస్తున్న సులభ్ కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఈఎస్ఐ, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో 10 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. బ్రహ్మానందం, సంజీవ్ పాల్గొన్నారు.

కార్యక్రమాలు విజయవంతం చేయండి



మాట్లాడుతున్న నరేంద్ర అలివేణి

రామగిరి: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో సింగరేణి సేవాసమితి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికిగాను నిర్వహించే వివిధ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆర్జీ-3 ఏరియా సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి అన్నారు. సోమవారం సెంటినరీకాలనీలోని సేవాభవనంలో సేవా సభ్యులతో జరిగిన సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సేవా కార్యదర్శిగా ఆర్.ఉమాదేవి, సంయుక్త కార్యదర్శిగా బి.అరుణను ఎన్నుకున్నారు. పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీవైపీఎం వి.సునీల్ ప్రసాద్, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం తదితరులు పాల్గొన్నారు.

ఇసుక మేటలు తొలగించండి

సుల్తానాబాద్: రహదారి వెంట ఇసుక మేటలను పారిశుద్ధ కార్మికులు తొలగించాలని మున్సిపల్ కమిషనర్ రమేశ్ సూచించారు. సోమవారం పట్టణంలోని రాజీవ్ రహదారిని కార్మికులతో శుభ్రం చేయించారు.